RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

కాళేశ్వరంను 'కూలేశ్వరం' చేసింది బీఆర్ఎస్సే.. కేటీఆర్ నాటకాలు కట్టిపెట్టాలి: మంత్రి సీతక్క ధ్వజం 2

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 156 | జులై 07 మంగళవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 156 | July 07 Tuesday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

# తెలంగాణలో పర్యాటక రంగ అభివృద్ధికి భారీ ప్లాన్..

### తారామతి బారాదరి, దుర్గం చెరువుల ఆధునికీకరణపై సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు!



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణను ప్రముఖ పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ లో పర్యాటక శాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొని, అధికారులకు పలు కీలక సూచనలు మరియు దిశానిర్దేశం చేశారు. నగరంలోని చారిత్రక కట్టడమైన తారామతి బారాదరితో పాటు, ప్రముఖ పర్యాటక ప్రాంతమైన దుర్గం చెరువును పూర్తిస్థాయి అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా మార్చేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, హైదరాబాద్‌లోని మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని సీఎం ఆదేశించారు.
వికారాబాద్ అభివృద్ధి మరియు ఎకో టూరిజం పార్కులు: 'టూరిజం హబ్ డెవలప్‌మెంట్' పథకం కింద వికారాబాద్ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అక్కడ ఉన్న వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి కోసం యాదగిరిగుట్ట తరహాలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. క్యూబర్ (ఋఖ=) పరిధిలోని అటవీ శాఖ భూములను ఎకో టూరిజం స్పాట్‌లుగా మార్చాలని, గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలోనే నగరంలోని ఇతర ప్రాంతాలలో మరిన్ని పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. అలాగే రాబోయే 'ఫ్యూచర్ సిటీ'లో ఉన్న అటవీ భూములను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని, అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల పర్యవేక్షణ కోసం ప్రత్యేకాధికారులను నియమించాలని ఆదేశించారు.
సమీక్షలోని ఇతర ముఖ్యాంశాలు: హెరిటేజ్ బ్రిడ్జిల పునరుద్ధరణ: చారిత్రక పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ఆకర్షణలుగా మార్చాలని సీఎం తెలిపారు. అందుకోసం ఆయా మార్గాల్లో ట్రాఫిక్‌ను ఇతర ప్రాంతాలకు మళ్లించి, బ్రిడ్జిలపై పర్యాటకులు నడిచి వెళ్లేలా,

➤ మిగతా 2వ పేజీలో..

# కాళేశ్వరం పాపాలు అసెంబ్లీలో కడుక్కోండి..

### కేసీఆర్‌కు మంత్రి పొంగులేటి బహిరంగ సవాల్!



**హైదరాబాద్ జనసంఘర్షణ**
గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించిన నాటి పాలకులకు, పేదలకు సొంత ఇల్లు కట్టించి ఇవ్వడానికి మాత్రం మనసు రాలేదని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా ములుగులో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ హైమావతిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల తీరుపై పొంగులేటి తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది, ప్రారంభించింది బీఆర్ఎస్ నేతలేనని.. చివరకు వారి హయాంలోనే అది కూలిపోయిందని మంత్రి గుర్తుచేశారు. ప్రాజెక్టులో నీళు నిల్వ ఉంచితే దిగువ ప్రాంతాలు కొట్టుకుపోతాయని ఎన్‌డీఎస్‌ఏ (చీణూూా) హెచ్చరించినా, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్న తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. నాడు కాళేశ్వరాన్ని ప్రపంచంలోనే ఎనిమిదో వింతగా అభివర్ణించిన కేసీఆర్.. ఇప్పటికైనా అసెంబ్లీకి వచ్చి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. లక్ష కోట్లు ఎలా, ఎందుకు ఖర్చు చేశారో సమాధానం ఇచ్చి, తాము చేసిన పాపాన్ని అసెంబ్లీ సాక్షిగా

➤ మిగతా 2వ పేజీలో..

# దిగొస్తున్న ముడి చమురు ధరలు..

### ఆగస్టు నుంచి ఉత్పత్తిని పెంచనున్న 'ఒపెక్ ప్లస్' దేశాలు!




**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతలు క్రమంగా తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలను నియంత్రణలో ఉంచేందుకు వీలుగా ముడి చమురు (క్రూడ్ ఆయిల్) ఉత్పత్తిని పెంచాలని 'ఒపెక్ ప్లస్' (ఞూజుజం) కూటమిలోని ఏడు ప్రధాన దేశాలు నిర్ణయించాయి. ఈ కూటమిలో భాగమైన సౌదీ అరేబియా, రష్యా, ఇరాక్, కువైట్, కజకిస్తాన్, అల్జీరియా మరియు ఒమన్ దేశాలు రాబోయే ఆగస్టు నెల నుంచి రోజుకు అదనంగా 1,88,000 బారెళ్ల చమురును ఉత్పత్తి చేయడానికి

➤ మిగతా 2వ పేజీలో..

# పాక్ అణచివేతపై పీఓకేలో వెల్లువెత్తుతున్న నిరసనలు..

### భారత్ సాయం కోరుతున్న స్థానికులు!

**శ్రీనగర్ జనసంఘర్షణ**
పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో పాకిస్థాన్ ప్రభుత్వ అనాలోచిత, క్రూరమైన చర్యలకు వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. స్థానిక ప్రజల నిరసనలను అణచివేసేందుకు పాక్ భద్రతా దళాలు జరిపిన తాజా కాల్పుల్లో మరొకరు ప్రాణాలు కోల్పోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో జమ్మూకాశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జీూూాజ) పాక్ ప్రభుత్వానికి గట్టి అల్టిమేటం జారీ చేసింది. తమ 38 పాయింట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని, నిర్బంధించిన ప్రజా నాయకులను

➤ మిగతా 2వ పేజీలో..



# ఏపీ హైకోర్టులో ముగ్గురు అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం.. 32కు చేరిన జడ్జీల సంఖ్య!

**అమరావతి జనసంఘర్షణ**
ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నూతనంగా నియమితులైన ముగ్గురు అదనపు న్యాయమూర్తులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు ఆవరణలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (చీఫ్ జస్టిస్) జస్టిస్ లీసా గిల్ వారి చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా అదనపు న్యాయమూర్తులుగా బాధ్యతలు చేపట్టిన వారిలో సునీత గంధం, ఆలపాటి గిరిధర్, పురుషోత్తమ్ కుమార్ చింతలపూడి ఉన్నారు. ఏపీ హైకోర్టుకు ఈ ముగ్గురిని అదనపు న్యాయమూర్తులుగా నియమిస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ ఇటీవలే అధికారిక

➤ మిగతా 2వ పేజీలో..

## తెలంగాణలో పర్యాటక రంగ అభివృద్ధికి భారీ ప్లాన్..

**మొదటిపేజీ తరువాయి..** సమయం గడిపేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్: ఈ ఏడాది డిసెంబర్ నెలలో నిర్వహించ తలపెట్టిన ప్రతిష్టాత్మక 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్'కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను ఇప్పుడే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# దిగొస్తున్న ముడి చమురు ధరలు..

**మొదటిపేజీ తరువాయి..** ఒక ఒప్పందానికి వచ్చాయి. ఒపెక్ కూటమి వరుసగా ఐదో నెల కూడా చమురు ఉత్పత్తిని పెంచడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన కొరత ఏర్పడకుండా చూస్తూనే, ధరలు మరీ పడిపోకుండా ఒక స్థిరమైన సమతుల్యతను కాపాడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో వచ్చే హెచ్చుతగ్గులు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలపై, ముఖ్యంగా ద్రవ్యోల్బణంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. గత మార్చి నెలలో పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర ఏకంగా 120 డాలర్ల మార్కును తాకింది. అయితే, ప్రస్తుతం అక్కడ పరిస్థితులు చక్కబడటంతో ధరలు గణనీయంగా తగ్గాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 72 డాలర్ల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. భారత్‌కు భారీ ఉపశమనం:
ఒపెక్ ప్లస్ దేశాలు అదనపు చమురు ఉత్పత్తిని మార్కెట్లోకి విడుదల చేయనుండటం భారతదేశం వంటి దేశాలకు పెద్ద ఊరటనిచ్చే అంశం. మన దేశం తన చమురు అవసరాల కోసం అత్యధికంగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం వల్ల దేశీయంగా కూడా ఇంధన (పెట్రోల్, డీజిల్) ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది, ఇది ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడంలో సహాయపడుతుంది.

## ఎపిలో విలేజ్ మార్ట్‌ల ఏర్పాటు

**మార్కెట్ ధరలకన్నా తక్కువగా సరుకుల విక్రయం**

**ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రారంభించిన మంత్రి నాదెండ్ల**

**గుంటూరు :** గ్రామాల్లో విలేజ్ మార్ట్‌లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రేషన్ షాపుల ద్వారా తక్కువ ధరకే నిత్యావసరాల అమ్మకాలు జరగనున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గం లాల్‌పురంలో పైలట్ ప్రాజెక్ట్‌ను ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యే రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ప్రస్తుతం ఒక్కరోజే 7 విలేజ్ మార్ట్‌లు ప్రారంభించామని తెలిపారు. జగన్ హయాంలో రాష్ట్రంలోని 29,750 రేషన్ షాపులను పూర్తిగా నిర్వీర్యం చేశారని మంత్రి నాదెండ్ల మండిపడ్డారు. గ్రామీణ రేషన్ వ్యవస్థలో కార్పొరేట్ తరహా సంస్కరణలు తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా రేషన్ షాపులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా 1,000 మినీ మార్ట్‌లను
ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. ఓపెన్ మార్కెట్ రేట్ల కంటే రూ.3 నుంచి రూ.4ల తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు, మిల్లెట్స్ పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతానికి 60 రకాల సరకులతో మీ మార్ట్‌లు ప్రారంభించినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో 250 రకాల వస్తువులు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. విలేజ్ మార్ట్‌ల్లో కూడా త్వరలోనే డిజిటల్ పేమెంట్స్ అవకాశం కల్పిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులపై నిషేధం

## 13నుంచి అమలుకు ఎపి ప్రభుత్వం నిర్ణయం

**అమరావతి :** ఏపీ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, బదిలీలపై నిషేధానికి అమలు తేదీ ఖరారైంది. జులై 13వ తేదీ నుంచి పోస్టుల సృష్టి, అప్‌గ్రేడేషన్‌పై ఏపీ ప్రభుత్వం నిషేధం అమలు చేయనుంది. కొత్త నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, డిప్యుటేషన్లపై నిషేధం విధించింది. స్థానిక కేడర్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు నిషేధం కొనసాగించనుంది. పీఓ-2025 అమలు నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ (హెచ్‌ఆర్-ఎ÷-లానింగ్-పాలసీ) ఆధ్వర్యంలో ఈ మెమో జారీ చేసింది. కొన్ని శాఖల్లో కేడర్ కేటాయింపుల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో గడువు పొడిగించింది. ఉద్యోగ సంఘాల విజ్ఞప్తితో నిషేధం అమలు తేదీపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. జులై 5వ తేదీతో ముగియాల్సిన ప్రక్రియకు అదనపు గడువు ఇచ్చింది. అన్ని శాఖలు ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్లు, శాఖాధిపతులు ఈ ఉత్తర్వులు అమలు చేయాలని ఆదేశించింది. స్థానిక కేడర్ల పంపిణీ పూర్తయ్యే వరకు పరిపాలనా చర్యలపై పరిమితులు ఉంటాయని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## కాళేశ్వరం పాపాలు అసెంబ్లీలో కడుక్కోండి..

**మొదటిపేజీ తరువాయి..** కడుక్కోవాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఆపి, నిజంగా సలహాలు ఇవ్వాలనుకుంటే అసెంబ్లీ వేదికగా చర్చకు రావాలని స్పష్టం చేశారు.
అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందిస్తాం:
గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పేదల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అసంపూర్తిగా కట్టి మధ్యలోనే వదిలేసిందని పొంగులేటి ఆరోపించారు. కేసీఆర్ హయాంలో కేవలం సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాల్లోనే అత్యధికంగా ఇళ్లు నిర్మించుకున్నారని, మిగిలిన నియోజకవర్గాల్లో కేవలం 50, 60 ఇళ్లు మాత్రమే కట్టి అరకొరగా వదిలేశారని విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం సుమారు 32 వేల పూరి గుడిసెలు ఉన్నాయని, గుడిసెలు లేని రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అర్హులైన ప్రతి పేదవాని సొంత ఇంటి కలను నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు.

గత ప్రభుత్వం వదిలేసిన అసంపూర్తి ఇళ్లను రిపేర్ చేసి పేదలకు అందించడానికి క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని, ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి 500 ఇళ్లకు నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని, ఎలాంటి రాజకీయ పైరవీలు లేకుండా, లబ్ధిదారుల పార్టీలతో సంబంధం లేకుండా పూర్తి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## ఏపీ హైకోర్టులో ముగ్గురు అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం.. 32కు చేరిన జడ్జీల సంఖ్య!

**మొదటిపేజీ తరువాయి..** ఉత్తర్వులను జారీ చేసింది. పెరిగిన న్యాయమూర్తుల సంఖ్య: ఈ తాజా నియామకాలతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 29 నుండి 32కు పెరిగింది. హైకోర్టు ప్రాంగణంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, న్యాయశాఖకు చెందిన ఉన్నతాధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు. ప్రమాణ స్వీకార ప్రక్రియ పూర్తయిన అనంతరం నూతన అదనపు న్యాయమూర్తులకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ మరియు తోటి న్యాయమూర్తులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ నేటితో పూర్తి కావాలి

**పట్టణ ప్రాంతం కలెక్టర్లు దీనిపై శ్రద్ధవహించాలి**

**బిఎల్‌వోలు సక్రమంగా పనిచేసేలా చూడాలి**

**కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**హైదరాబాద్, :** ఈ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నాటికి ఎట్టి పరిస్థితులలో పూర్తి చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలతో పాటు పట్టణ ప్రాంతం కలెక్టర్లు దీనిపై శ్రద్ధవహించి వందశాతం ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. అదనపు సిఇఒ వాసం వెంకటేశ్వర్లు తో కలిసి సోమవారం ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమ పురోగతిపై కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో సూపర్ వైజర్ల ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఎక్కడైతే బిఎల్ఒలు బలహీనంగా ఉన్నారో వారిని గుర్తించి ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో వారికి సూపర్ వైజర్లు సహకరించాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో స్థానికంగా వాలంటీర్లను గుర్తించి వారి ద్వారా పూరించేందుకు ఓటర్లకు సహకరించాలని సూచించారు. సంబంధిత సూపర్ వైజర్ల ఫోన్ నెంబర్లను మీడియా ద్వారా తెలియజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. హైదరబాద్లో ఇప్పటికే ప్రారంభమైన 16 హెల్ప్ డెస్క్ లతో పాటు అవసరమైన చోట అదనంగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్లను సిఇఒ ఆదేశించారు. పూర్తయిన ఎన్యూమరేషన్ ఫారాలలో సదరు ఓటరు, బిఎల్ఒ సంతకాలు ఉండేలా చూడాలని దీంతో పాటు ఫోటోలు ఉండేలా చూడాలని సిఇఒ ఆదేశించారు. ఇఆర్ఒలు, ఎఇఆర్ఒలు విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సర్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలకు సంబంధించి డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను కూడా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వివిధ పోలింగ్ కేంద్రాలలో కాకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో వారి పేర్లు ఉండేవిధంగా చూడాలన్నారు. ఆన్ లైన్ ద్వారా వచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను కూడా బిఎల్ఒలు సరి చూసు కోవాలని, ఎన్యూమరేషన్ ఫారాలను నింపడంలో మరోసారి బిఎల్ఒలకు, సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లను సిఇఒ ఆదేశించారు. బిఎల్ఒలు తప్పనిసరిగా రాజకీయ పార్టీలతో సమావేశాలు

## పాక్ అణచివేతపై పీఓకేలో వెల్లువెత్తుతున్న నిరసనలు..

**మొదటిపేజీ తరువాయి..** వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తోంది. ఒకవేళ తమ డిమాండ్లను నెరవేర్చకపోతే జూలై 9న 'ఫైనల్ యాక్షన్' పేరిట ఉమ్మడి పోరాటానికి దిగుతామని హెచ్చరించింది. ఈ క్రమంలోనే పీఓకేలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను, పౌరుల హత్యలను ప్రపంచ దేశాలు గమనించాలని కోరుతూ.. జూలై 9 నాటి నిరసనలను పరిశీలించేందుకు ఐక్యరాజ్యసమితి, ఇస్లామిక్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్, అంతర్జాతీయ మీడియా మరియు మానవ హక్కుల సంఘాల ప్రతినిధులు రావాలని ఆహ్వానించింది. ప్రస్తుతం పాక్ ప్రభుత్వం పీఓకే ప్రాంతంపై ఆర్థిక దిగ్బంధనాన్ని విధించడమే కాకుండా, అక్కడికి వెళ్లే ఆహార పదార్థాలు, అత్యవసర మందులు మరియు నిత్యావసర సరుకుల రవాణాను పూర్తిగా నిలిపివేసింది. సమాచార వ్యవస్థను సైతం స్థంభింపజేయడంతో పాటు నిరసనలకు మద్దతు తెలుపుతున్న జేఏఏసీని ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద నిషేధించి, దాదాపు 600 మందికి పైగా నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసింది. పాక్ సర్కారు తీసుకుంటున్న ఇటువంటి అణచివేత చర్యలపై స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ దుర్భర పరిస్థితుల నేపథ్యంలో జేఏఏసీ నాయకుడు సర్దార్ అమన్ ఖాన్‌కు సంబంధించిన ఒక వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పాక్ ప్రభుత్వం తమను తూటాలతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడుతూ, మానవతా దృక్పథంతో భారత్ తమను ఆదుకోవాలని ఆయన ఆ వీడియోలో విజ్ఞప్తి చేశారు. నిత్యావసరాలు, ఆహార కొరతతో కొట్టుమిట్టాడుతున్న తమకు భారతదేశం సాయం అందించాలని, పరిస్థితులు మరింత క్షీణిస్తే పీఓకే ప్రజలు భారత్ వైపు వచ్చేందుకు వీలుగా లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎాశీజ) సరిహద్దులను తెరవాలని ఆయన భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.

## కాళేశ్వరంను 'కూలేశ్వరం' చేసింది బీఆర్ఎస్సే.. కేటీఆర్ నాటకాలు కట్టిపెట్టాలి: మంత్రి సీతక్క ధ్వజం

కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న విమర్శలపై రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌కు కేవలం అధికార దాహమే తప్ప ప్రజలపై ఎటువంటి ప్రేమ లేదని మండిపడ్డారు. సోమవారం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించిన మంత్రి సీతక్క, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు.
పదేళ్లపాటు అధికారంలో ఉండి బీఆర్ఎస్ నాయకులు తెలంగాణను నాశనం చేశారని ఆమె ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టింది, అది కూలిపోయింది కూడా బీఆర్ఎస్ హయాంలోనే అని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు పేరుతో దాదాపు రూ. 1.5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని, సొంత లాభాల కోసం, కమిషన్ల కోసమే దీన్ని నిర్మించారని ధ్వజమెత్తారు. ఇంత భారీ మొత్తాన్ని ఖర్చు చేసినా నామమాత్రపు ఆయకట్టుకు కూడా సరిగ్గా నీరందించలేకపోయారని, ప్రాజెక్టులన్నీ అసంపూర్తిగా మిగిల్చారని విమర్శించారు.
నీళ్లు నిల్వ చేస్తే 40 గ్రామాలు కొట్టుకుపోతాయి:
కన్నెపల్లి పంపుహౌస్ వద్దకు వెళ్లి ప్రాణహిత పంపులను ఆన్ చేసి నీళు ఇవ్వాలంటూ కేటీఆర్ డ్రామాలు ఆడుతున్నారని సీతక్క ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫౌండేషన్ (పునాది) తప్పుగా ఉందని, నాసిరకం నిర్మాణం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు దెబ్బతిన్నాయని ఇంజనీర్లు, అధికారులు నివేదికలు ఇచ్చారని ప్రస్తావించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టులో నీటిని నిల్వ చేస్తే భద్రాచలంతో పాటు దిగువన ఉన్న 40 గ్రామాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని జాతీయ, అంతర్జాతీయ నీటి నిపుణులు, ఎన్డీఎస్ఏ (చీఖూా) హెచ్చరించినట్లు పేర్కొన్నారు. కేటీఆర్ కంటే ఎన్డీఎస్ఏ అధికారులకే ఎక్కువ అవగాహన, నాలెడ్జ్ ఉందని భావిస్తున్నట్లు ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

తుమ్మడిహెట్టి వద్ద కట్టి ఉంటే బాగుండేది:
బీఆర్ఎస్ నాయకులు కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి తుమ్మడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించకుండా కాళేశ్వరం కట్టి తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా ఉత్తర తెలంగాణకు ఘోరమైన అన్యాయం చేశారని మంత్రి సీతక్క మండిపడ్డారు. తుమ్మడిహెట్టి వద్ద కట్టి ఉంటే ఎప్పుడో ఈ ప్రాంతం సస్యశామలం అయ్యేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో నీటి పారుదల శాఖ పూర్తిగా నాశనమైందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే ఇరిగేషన్ శాఖను చక్కదిద్దుతున్నామని స్పష్టం చేశారు. ఇంత అన్యాయం చేసి కూడా ఇప్పుడు తప్పును కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వంపై ఎదురుదాడి చేయడం సరికాదని హితవు పలికారు.

# ధాన్య భాండాగారంగా మెతుకు సీమ

- సిరులు కురిపించిన పైరులు.
- అన్నదాత కష్టం ఫలించిన వేళ రైతన్న కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసిన శుభవేళ.
- రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు 4.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో మెదక్.
- కొనుగోలు కేంద్రాలతో అధికారుల సమన్వయం భేష్.
- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 6 (జన సంఘర్షణ)

ఈ ఏటా రబీ సీజన్లో మెతుకు సీమ సరికొత్త రికార్డు నెలకొల్పింది. వరి ధాన్యం కొనుగోళ్లలో 4.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచి, తెలంగాణ ధాన్య భాండాగారంగా నిలిచింది. దీంతో రైతుల చేనుల్లో సిరుల వర్షం కురిసింది. తాజా పంటలతో రైతన్నల ఖాతాలో 1005 కోట్ల పైగా డబ్బులు జమ చేసినట్టు అధికారాలు తెలిపారు. ఈ ఏడాది పంటలతో రైతుల కష్టం ఫలించిందని రైతుల కళ్లలో చాలా కాలం తర్వాత ఆనందం చూస్తామని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ గణాంకాలన్నీ చూసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు రైతులను అభినందించారు. మీ కష్టంలో ఎల్లవేళల ప్రభుత్వ ప్రతినిధిగా మీకు అండగా ఉంటానని,రైతు రాజ్య స్థాపనకు ఇది తొలి అడుగు అని ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోనే మెదక్ ప్రథమ స్థానంలో నిలవటం మెతుకు సీమ బిడ్డగా తనకు గర్వంగా ఉందని తెలిపారు. రైతులు ప్రకృతిని అర్థం చేసుకొని పంటలు సాగు చేయాలని, ఈ ఏడాది మాదిరిగానే ఎల్లప్పుడూ లాభాలతో మీ జీవితాలు సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్న అని అన్నారు.రైతు సుభిక్షంగా ఉంటేనే రాజ్యం బాగుంటుందని. గత ప్రభుత్వంలో రైతులకు బేడీలు వేస్తే ఇప్పుడు రైతును రాజులా చూస్తున్నామన్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతు పట్ల తాము ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఉంటమే తప్ప గత పాలకుల వలె అహంకార ధోరణితో ప్రవర్తించబోమని స్పష్టం చేశారు. జొన్నల కొనుగోలు సైతం మట్టి తొలగించి శుభ్రంగా ఇచ్చి ప్రభుత్వానికి సహకరించాలని రైతన్నలకు కోరారు. 3609 లారీల జొన్నలు కొనుగోలు చేసిన తమ ప్రభుత్వం 3 లారీల జొన్నలు ఎందుకు కొనదని ప్రశ్నించారు. మట్టి ఉండటం వల్ల శుభ్రమైన జొన్నలు సైతం చెదలు పట్టే ప్రమాదం ఉందని, కాబట్టి శుభ్రమైన జొన్నలుఅందించి సంపూర్ణ అన్నదాతలం



అవుదామని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో ఉన్నారని అందుకు ప్రజల్ని, రైతులను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకునే పనిలో ఉన్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మండల మరియు జిల్లా స్థాయి అధికారులు సమన్వయం చేసిన తీరు భేష్ అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ విజయం రైతులతో పాటు ధాన్యాన్ని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కొనుగోలు కేంద్రాలకు తరలించిన అధికారులకు అంకితం అని తెలిపారు.

# ప్రేమ పేరుతో మైనర్ బాలికపై లైంగిక దాడి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

- బాధితురాలికి రూ.1 లక్ష విక్టిమ్ కాంపెన్సేషన్.
- ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)

మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి మెదక్ జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళితే గత రెండు సంవత్సరాలుగా ఆటో డ్రైవర్ రజాక్ (27) పదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడుతూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెపై పలుమార్లు బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం మరో వివాహం చేసుకున్నప్పటికీ, ఆ విషయమై బాలిక ప్రశ్నించగా నిన్ను కూడా పెళ్లి చేసుకుంటాను అంటూ మభ్యపెట్టి,తన గురించి ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి చేగుంట ఎస్ఐ సుభాష్ పోక్సో చట్టం, ఇతర సంబంధిత సెక్షన్ల కింద 2020 అక్టోబర్లో కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి తూప్రాన్ డీఎస్పీ కిరణ్ కుమార్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి, నిందితుడిపై పకడ్బందీగా ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించగా, చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి,లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ,భరోసా లీగల్ అడ్వైజర్ శ్వేత కేసు విచారణలో సమన్వయంతో పనిచేసి సహకారం అందించారు. కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, వైద్య ఆధారాలు,సాక్షుల వాంగ్మూలాలను క్షుణ్ణంగా పరిశీలించిన మెదక్ జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి ఆర్.ఎం. శుభవాలి నిందితుడు రజాక్‌కు 20 సంవత్సరాల కఠిన



కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా విధించారు. అలాగే బాధితురాలికి రూ.1,00,000 విక్టిమ్ కాంపెన్సేషన్ అందజేయాలని ఆదేశించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మహిళలు,బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై చట్టం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును శాస్త్రీయంగా దర్యాప్తు చేసి, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా మెదక్ జిల్లా పోలీసులు కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, వారికి పూర్తి రక్షణతో పాటు చట్టపరమైన సహాయం అందిస్తామని ఎస్పీ తెలిపారు.

# మన ముదిరాజ్ జనాభా: 26,39,000

- ముదిరాజ్ కుటుంబాలు ప్రతి ఒక్కరూ రోజువారీగా ప్రభుత్వానికి ఎంత టాక్స్ (పన్ను) కడుతున్నారో ఎవరైనా ఎప్పుడైనా లెక్క వేశారా?
- లోకం జాన్ ముదిరాజ్ ఆలోచన.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)

ముదిరాజులలో ధనికులు ఉన్నారు, పేదలు ఉన్నారు. సగటున ప్రతి ఒక్కరూ రోజుకు రకరకాలుగా రూ. 500 ఖర్చు పెడుతున్నారు అనుకుందాం. ఈ రూ. 500 లో కనీసం రూ.100 ప్రభుత్వానికి పన్నుల రూపంలో వెళుంది. అసలు కథ ఇక్కడే మొదలవుతుంది... మన జనాభా 26,39,000. 26,39,000 x రూ. 100 = రూ. 26,39,00,000 (రూ. 26 కోట్ల 39 లక్షలు) ఇది మన జాతి ఒక్క రోజులో ప్రభుత్వానికి కడుతున్న పన్నుల సొమ్ము! మరి ఈ డబ్బు ఎక్కడికి పోతోంది? ఈ టాక్స్ డబ్బుల వల్ల తిరిగి ముదిరాజ్ కుటుంబాలకు ఏమైనా మేలు జరుగుతోందా? మన కుటుంబాలు కడుతున్న పన్నుల లెక్క తెలిసింది కదా, మరి ఈ సొమ్ము తిరిగి మన సమాజానికి దక్కాలంటే కేవలం ఒక వార్డు మెంబర్, సర్పంచ్, జెడ్పీటీసీ,ఎంపీటీసీ లేదా ఎమ్మెల్యే పదవులు గెలిస్తే సరిపోతుందా? లేక నామినేటెడ్ పదవులు వస్తే సరిపోతుందా? ఈ డబ్బులు తిరిగి రావాలంటే మనకు ఏం కావాలి? అందుకే ఈ రిజర్వేషన్ల రామాయణాన్ని సృష్టించారు. మన సొమ్ము ఎవరి అకౌంట్లలో ఉంది? ఇండియాలో ఉందా, విదేశాల్లో ఉందా, స్విస్ బ్యాంకుల్లో దాగి ఉందా? మన డబ్బులు మనకు రాకుండా చేయడానికి, ప్రభుత్వాలు ముదిరాజులకు ఇస్తున్నది కేవలం "ఉచిత చేప పిల్లల పంపిణీ". ఈ చేప పిల్లలు కేవలం ముదిరాజులకే వస్తున్నాయా? లేక వేరే కులాలకూ ఇస్తున్నారా? ఈ జాతికి చేప పిల్లల పథకాన్ని తగిలించింది ఎవరు? మన పన్నుల సొమ్ము మనకే వస్తే,ఇప్పటివరకు మన జాతి కోసం ఎన్ని బిల్డింగులు కట్టారు? ఎన్ని హాస్పిటల్ భవనాలు నిర్మించారు? ముదిరాజ్ పిల్లలు చదువుకోవడానికి ఎన్ని స్కూళ్లు కట్టారు? ఆ భవనాలలో మనవాళ్లు ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు??చెప్పాలంటే రామకోటి అంత కథ ఉంది. కానీ, ఈ రిజర్వేషన్ల సమస్యను బొంద పెట్టింది ఎవరు? ఇప్పటికైనా మేల్కొనకపోతే మన జాతి గౌరవం సమాజంలో హీనమైపోతుంది. నిజమైన పోరాటాలు చేయాల్సిన సమయం ఇది. మీ కన్నతల్లి పాల మీద ఒట్టేసి చెప్పండి. పుట్టబోయే బిడ్డ కట్టే టాక్స్ డబ్బులను కూడా ఎవడో ఎత్తుకెళ్తుంటే చూస్తూ ఊరుకుందామా? ఈ నూకం జాన్ ముదిరాజ్ ఎవరి జాతకాలు చెప్పబోతున్నాడు? మొదటి వరుసలోఎవరుండబోతున్నారు? ముదిరాజులు గతంలో బీసీ-ఏ లో ఉన్నారా లేదా? ఉంటే ఏ కాలంలో ఉన్నారు, మళ్లీ ఏ రోజున బీసీ-డీ లోకి




మార్చబడ్డారు? ఈ విషయాలను ఏ సభల్లోనైనా ముదిరాజులకు వివరించారా?

?నిజం తెలుసుకోండి! ఈ 15 రోజుల్లో ముదిరాజ్ జాతి నాయకులు, సంఘాలు, మరియు మేధావులు ప్రతి ఒక్కరూ సీఎం గారి దగ్గరకు వెళ్లి, బీసీ కమిషన్‌లో ఉన్న మన ఫైల్‌ను కదిలించాలి. ఒకవేళ ఇది కదలికపోతే, ఎవరెవరి జాతకాలను ప్రపంచానికి పరిచయం చేయాలో మాకు బాగా తెలుసు అన్నారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు

- ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 6: (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు మాట్లాడుతూ.. శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, ధర్మం, నీతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు."ఒకే దేశం-ఒకే జెండా ఉండాలి.ఒకే దేశంలో రెండు జెండాలు,రెండు ప్రధానులు ఉండకూడదు"అనే సిద్ధాంతంతో ఆయన గట్టిగా పోరాడారని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన విధానాలను వ్యతిరేకిస్తూ తన మంత్రి పదవిని సైతం రాజీనామా చేసిన ధైర్యవంతుడైన నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. దేశం కోసం, ధర్మం కోసం, న్యాయం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్,జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నందిగామ సర్పంచ్ ఆకుల రమేష్, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, మాజీ సర్పంచ్ సిద్ధ రాములు, ఓబీసీ మోర్చా నాయకుడు చింతల శేఖర్, మండల నాయకుడు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లం, యువ మోర్చా నాయకులు బాసం అనిల్, నితిన్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపూర్ అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు పలకలు పంపిణీ

- మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కమ్మరి రమేష్ చారి పలకలు పంపిణీ చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 6: (జన సంఘర్షణ)




మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ అంగన్వాడి కేంద్రంలో మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కమ్మరి రమేష్ చారి పిల్లలకు పలకలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత సేవా కార్యక్రమాలలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ,నాయకులు అరుణ్, రాజు, రంజిత్, సురేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త, అవయవ దానాలు చాలా అమూల్యమైన దానాలు

- లైన్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6: (జన సంఘర్షణ)




రక్త, అవయవ దానాలు చాలా అమూల్యమైన దానాలని 2026-27 నూతనంగా అంతర్జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన మార్క్ ఎస్ లియాన్ తమ గ్లోబల్ కాసెస్‌లో ముఖ్య కార్యక్రమంగా ఎంచుకోవడం జరిగిందని దాంట్లో భాగంగా ఈ సంవత్సరంలో లయన్స్ జిల్లా 320-డి ఆధ్వర్యంలో లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి ద్వారా జిల్లా కార్యదర్శిగా నియమింపబడిన లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రూపొందించిన అవగాహన గోడ పత్రికను హాంగ్కాంగ్ లో జరుగుతున్న 108వ లయన్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో రక్త, అవయవ దానాల అవగాహన రెండవ గోడపత్రికను జిల్లా 320-ఇ గవర్నరనరసింహారాజు మొదటి వైస్ గవర్నర్, లయన్ జి. ఆర్. సుజాత క్యాబినెట్ ట్రెజరర్, లయన్ ఎస్.మాధవి ఎల్. సి.ఐ. ఎఫ్ కో-ఆర్డినేటర్, జిల్లా కార్యదర్శి లయన్ దేమే యాదగిరి, జోన్ చైర్మన్ లయన్ నాగమల్లేశ్వరరావు లయన్ మాలతి, లయన్ హనుమంతునాయుడు,లయన్ డేవిడ్ రాజు,లయన్ కావేటి రాజగోపాల్ లు పాల్గొని రెండు దశాబ్దాలుగా అర్థవంతంగా రక్త, అవయవ దానాల అవగాహనకు కృషి చేస్తున్న రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోఅంతర్జాతీయంగా చాలా దేశాల లయన్స్ ప్రతినిధులు ఆంధ్ర, తెలంగాణ జిల్లాలకు చెందిన లయన్స్ నాయకులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లికి అండగా మెదక్ ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)





కుమారుడి వేధింపులపై ఫిర్యాదు ఆటో వద్దకే వెళ్లి సమస్య తెలుసుకున్న జిల్లా ఎస్పీ.డి.వి.శ్రీనివాస రావు. కారుణ్య నియామకం ద్వారా పెద్ద కుమారుడికి ఉద్యోగం ఇప్పించిన అనంతరం,తన బాగోగులు పట్టించుకోకుండా వేధింపులకు గురిచేస్తున్నాడంటూ క్యాన్సర్‌తో బాధపడుతూ, నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయానికి ఆటోలో వచ్చి ఫిర్యాదు చేసింది. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు స్వయంగా ఆటో వద్దకు వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెదక్ టౌన్ సీఐ మహేష్‌ను జిల్లా పోలీసు కార్యాలయానికి పిలిపించి, వృద్ధురాలి ఫిర్యాదుపై వెంటనే విచారణ చేపట్టి,వాస్తవాలను నిర్ధారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, వేధింపులను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తారని,తల్లిదండ్రుల సంక్షేమాన్ని చూడటం ప్రతి సంతానం బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీసులను ఆశ్రయించాలని,వారికి చట్టపరంగా పూర్తి సహాయం అందిస్తామని తెలిపారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
మంగళవారం
07 జులై 2026

# ప్రజావాణిలో ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి

- ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఉండొద్దు.
- సంబంధిత అధికారులకు ఆదేశించిన జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాస్ రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా,పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస్ రావు సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి ఒక్కో అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, సామాజిక, భూ



వివాదాలు, మోసాలు,వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. ప్రతి ఫిర్యాదుపైనిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని, ప్రతి వినతిదారునికి వారి ఫిర్యాదు పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకతను పాటించడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి భయం లేదా సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు.

# స్వచ్ఛ కలెక్టరేట్ మనందరి బాధ్యత

- కలెక్టరేట్ కార్యాలయాలు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి.
- స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన మెదక్ అధికారులు ప్రజల భాగస్వామ్యమే బలం.
- వ్యర్థాలను సక్రమంగా వేరు చేయండి.
- శుభ్రమైన మెదక్‌కు సహకరించండి.
- ప్రభుత్వ కార్యాలయాల నుండే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు పక్కా ప్రణాళికతో అమలు.
- వివిధ శాఖల అధికారులకు నాలుగు రకాల డస్ట్ బీన్స్ పంపిణీ.
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 6:(జన సంఘర్షణ)

స్వచ్ఛ కలెక్టరేట్ మనందరి బాధ్యత అని వ్యర్థాలు సక్రమంగా వేరు చేయండి పరిశుభ్రమైన కలెక్టరేట్‌గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి హాల్ నందు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు అనుసరిస్తూ అధికారులకు అవగాహన కల్పిస్తూ జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నాలుగు రకాల డస్ట్ బిన్స్లు అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పక్కా ప్రణాళికతో కలెక్టరేట్ కార్యాలయాల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ మెదక్ తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రజలు కంకణబద్ధులై పని చేయాలన్నారు.ప్రతి కార్యాలయాల్లో నాలుగు డస్ట్ బిన్స్ అందుబాటులో ఉంచాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మీ కార్యాలయాల్లో పేర్కొన్న చెత్తను వీరి వీరి గా సపరేట్ చేసి డస్ట్ బీన్స్ లలో వేయాలన్నారు. పర్యవేక్షణకు ప్రతి కార్యాలయంలో ఒకరు బాధ్యత తీసుకోవాలి అన్నారు. ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతపై బాధ్యతగా మెలిగి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం దిశగా భాగస్వామ్యం కావాలన్నారు ఇంటి వద్దనే ఘన వ్యర్థాలు నాలుగు విభాగాలుగా వేరుచేసి గ్రామపంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. నాలుగు రకాల చెత్త తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త ప్రత్యేక జాగ్రత్త చెత్తగా వేరుచేసి ఇవ్వాలని, తడి




చెత్తకు ఆకుపచ్చ రంగు డస్ట్ బిన్, పొడిచేతకు బ్లూ కలర్ డస్ట్ బిన్, సానిటరీ చెత్తకు రెడ్ కలర్ డస్ట్ బిన్, ప్రత్యేక జాగ్రత్త చెత్తకు వాడా బ్లాక్ కలర్ డస్ట్ బిన్‌లను వాడాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## బూత్ లెవెల్ ఏజెంట్లకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్‌పై సమీక్ష సమావేశం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 6: (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ (డిఎల్ఏ) బూత్ లెవెల్ ఏజెంట్లకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి, మెదక్ పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.వి వెన్నెల గద్దర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో బీఎల్ఏలు ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని,అర్హుల ఓట్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులో విడుదలయ్యే డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాకు ముందే ప్రతి బూత్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటర్ల





జాబితాలో ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేయించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, బూత్ కమిటీలు, దీూాలు సమన్వయంతో పనిచేసి ఒక్క అర్హుడి ఓటు కూడా కోల్పోకుండా చూడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైన రాజ్యాంగ హక్కు అని పేర్కొన్న ఆయన, ప్రజల ఓటు హక్కును పరిరక్షించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. ప్రతి అర్హుడి ఓటును కాపాడేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తామని, ప్రజలు కూడా తమ ఓటర్ల జాబితాను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులుకాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బిఎల్ఎ లు, బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగినప్పుడల్లా హామీలు కాదు..

- ప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం కావాలి.
- ఇప్పటికే ఎన్నో కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయాయి.
- మెదక్ మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి సూచించారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)




ఒక్క ప్రాణం కూడా బలికాకముందే రామాయంపేట 44వ జాతీయ రహదారిపై హైదరాబాద్ వై జంక్షన్ వద్ద అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి. ప్రజల కోసం, ప్రాణాల కోసంబ్రిడ్జి నిర్మాణం ఇప్పుడే అవసరం. మాకు హామీలు వద్దు. పరిష్కారం కావాలి! ప్రజలకు భయం కాదు. భద్రత కావాలి! ప్రాణాలు పోయిన తర్వాత స్పందించడం కాదు. ప్రాణాలు కాపాడే అండర్‌పాస్ బ్రిడ్జి ఇప్పుడే నిర్మించాలి. మీకోసం రామాయంపేట మున్సిపాలిటీ ప్రజల కోసం మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆర్థిక సహాయం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచన్‌పల్లి గ్రామానికి చెందిన జిన్నా శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బాధిత కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిన్నా శ్రీనివాస్ మృతి చెందడం పట్ల కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్ దేవదాస్, గోపాల్, యాదగౌడ్, నవీన్ తదితర స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా జనసంఘ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 125 జయంతి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 6 (జన సంఘర్షణ)



సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో శ్యామ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి వారి జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాపరెడ్డి, కురుపల్లి నర్సింగ్ రావు, రాజేందర్ రెడ్డి,రాజిరెడ్డి, పొదూరు సుధాకర్, శ్రీనివాస్, యాదగిరి, చిత్తారి యాదవ్, శ్రీనివాస్ యాదవ్,అశోక్, లక్ష్మణ్, యాదగిరి, యాదయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ గర్ల్స్ హాస్టల్‌లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)




మెదక్ జిల్లా రామాయంపేటలోని తెలంగాణ మోడల్ గర్ల్స్ హాస్టల్‌లో ఖాళీగా ఉన్న పలు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ నవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాస్టల్‌లో వంట మనిషి, హెడ్ కుక్,అసిస్టెంట్ కుక్, ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు 2026 జూలై 8వ తేదీలోగా తమ దరఖాస్తులను తెలంగాణ మోడల్ గర్ల్స్ హాస్టల్ కమిటీకి సమర్పించాలని సూచించారు. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం హాస్టల్ వార్డెన్ నవితను 79931 35628 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్)-2026 ఒకటి కంటే ఎక్కువ ఓటరు నమోదుల నివారణపై అవగాహన

- జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 6: (జన సంఘర్షణ)




భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్)-2026 కార్యక్రమం నిర్వహించ బడుతున్న సందర్భంగా, ప్రజలు ,రాజకీయ పార్టీలు ఓటరు నమోదుకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ తెలిపారు.ప్రజాప్రాతినిధ్య చట్టం,1950 లోని సెక్షన్లు 17, 18 మరియు 31 ప్రకారం: సెక్షన్ 17: ఏ వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటరు జాబితాలలో పేరు నమోదు చేసుకోవడానికి అర్హుడు కాదు.సెక్షన్ 18: ఒకే నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో ఒకటి కంటే ఎక్కువ సార్లు పేరు నమోదు చేసుకోవడానికి ఏ వ్యక్తికీ అర్హత లేదు.సెక్షన్ 31: ఓటరు జాబితా తయారీ, సవరణ, సరిదిద్దడం, పేరు చేర్పు లేదా తొలగింపుకు సంబంధించి ఎవరైనా కావాలని తప్పుడు సమాచారం లేదా అసత్య ప్రకటన సమర్పించినట్లయితే, వారికి ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడే అవకాశం ఉంది.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సందర్భంగా ఓటర్లు తమ పేరు ఒకే చోట మాత్రమే నమోదు అయి ఉందో లేదో పరిశీలించుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే సంబంధిత ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ నిబంధనలపై విస్తృత అవగాహన కలిగి ఉండాలని, స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితాల తయారీలో సహకరించాలని సోమవారం ఒక కోరారు.

## దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చే దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశి ంచారు. కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ లు దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి లో భూ భారతి 24, ఇందిరమ్మ ఇండ్లు 12, పెన్షన్లు 03, ఇతర 27 మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థులు ధర్నా

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)**



ప్రైవేట్ స్కూల్స్‌లో బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమం ద్వారా జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలో ఎస్సీ విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పిస్తుంది. ప్రవేట్ పాఠశాలలకు ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో వారు విద్యార్థులను తీసుకోవడం లేదు దీంతో తమ పిల్లలకు న్యాయం చేయాలని తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ఛాంబర్ లో తక్షణమే బకాలు చెల్లించి పిల్లల చదువులకు ఇబ్బంది కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఈ సంవత్సరం విద్య కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రైవేట్ యజమాన్యాలు విద్యార్థులను ఇంటికి పోవాలని చెప్పడంతో ఇప్పుడు విద్యా సంవత్సరం నెలరోజులవుతుందని ప్రైవేట్ ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు కూడా లేవని వాపోయారు. మాకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మెదక్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన మక్త భూపతిపూర్ సర్పంచ్ కొమ్ము పవన్

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)**



మెదక్ మండలం మక్త భూపతిపూర్ గ్రామానికి నూతన పంచాయతీ భవనంకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ను కలిసి సోమవారం మక్త భూపతిపూర్ గ్రామ సర్పంచ్ కొమ్ము పవన్ కలెక్టర్ కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించిందని కొమ్ము పవన్ తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్‌కు మక్త భూపతిపూర్ పాలకవర్గం కలెక్టర్ ప్రథమ సింగ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము పవన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ఆదిల్ పాషా, మల్లన్న కాడి తండా బన్సీలాల్ సర్పంచ్, పరమేష్, పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే కళాశాలలో ఫుడ్ పాయిజన్ కలకలం

- 20 మంది విద్యార్థులు అస్వస్థత.. 12 మందికి విరేచనాలు.. బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలింపు
- నాణ్యతలేని మంచి నూనె వాడడమే కారణం
- నాణ్యమైన ఆహారం అందించాలంటూ ప్రిన్సిపాల్‌కు సర్పంచ్ ధర్మతేజ హెచ్చరిక

**బీర్కూర్/జూలై 6/(జన సంఘర్షణ)**




కామారెడ్డి జిల్లాబీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే కళాశాలలో ఆదివారం రాత్రి ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. సుమారు 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, వారిలో 12 మందికి తీవ్ర విరేచనాలు, వాంతులు రావడంతో కళాశాల యాజమాన్యం అప్రమత్తమైంది. వెంటనే అంబులెన్సుల ద్వారా విద్యార్థులను బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. నిన్న ఉదయం వాడిన మంచి నూనెను రాత్రి పూరీలకు వాడడం వల్ల అది కలుషితః గా మరి పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. తెలుసుకున్న బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ సోమవారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి బాధిత విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులతో మాట్లాడి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తాము తినే ఆహారంలో పదేపదే వాడిన నూనె లేదా నాణ్యతలేని నూనె ఉపయోగించడం వల్లే ఫుడ్ పాయిజన్ జరిగి ఉండొచ్చని కొందరు విద్యార్థులు తమ అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్‌పై సర్పంచ్ ధర్మతేజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదని, వారికి ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వంటశాల నిర్వహణ, ఆహార నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని హెచ్చరించారు. కాగా, ఫుడ్ పాయిజన్‌కు గల ఖచ్చితమైన కారణం వైద్యుల నివేదిక లేదా అధికారుల విచారణ అనంతరం మాత్రమే నిర్ధారణ అయ్యే అవకాశం ఉంది. అధికారులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.

## శ్రీలంక జైలులో ఘర్షణ.. 25కు పెరిగిన మృతులు

- మృతుల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి
- భారీ ఎత్తున రంగంలోకి దిగిన సైన్యం

**శ్రీలంక/జూలై 6/(జనసంఘర్షణ)**



శ్రీలంకలోని నెగోంబో పట్టణంలో గల కారాగారంలో రెండు ఖైదీల గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణలో మృతుల సంఖ్య 25కి పెరిగింది. ఈ ఘటనలో మరో 100 మంది గాయపడ్డారు. జైలులో మాదక ద్రవ్యాల వ్యవహారమే ఈ ఘర్షణకు కారణమని స్థానిక మీడియా పేర్కొంది. జైలు సామర్థ్యానికి మించి ఖైదీలు ఉండటం కూడా ఘర్షణకు దారితీసిందని వార్తలు వస్తున్నాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సైన్యం రంగంలోకి దిగింది.

## గుండాల మండల బీజేపీ ఇంచార్జిగా రేవల్ల సందీప్ నాయుడు నియామకం

- బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఉంటూనే.. గుండాల ఇంచార్జిగా సందీప్ నాయుడు
- పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తా: రేవల్ల సందీప్ నాయుడు
- నిరంతర ప్రజాసేవకు గుర్తింపు: గుండాల బాధ్యతల్లో సందీప్ నాయుడు
- బూత్ స్థాయి నుండి బీజేపీని పటిష్ఠం చేయడమే లక్ష్యం: సందీప్ నాయుడు

**ఇల్లందు జూలై 6 (జన సంఘర్షణ)**



భారతీయ జనతా పార్టీ గుండాల మండల నూతన ఇంచార్జిగా రేవల్ల సందీప్ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం ఆయనకు కీలక బాధ్యతలను అప్పగిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. పార్టీలో ఆయన అందిస్తున్న సేవలను, అంకితభావాన్ని గుర్తించి అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఉంటూనే.. గుండాల ఇంచార్జిగా సందీప్ నాయుడు రేవల్ల సందీప్ నాయుడు ప్రస్తుతం భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అత్యంత కీలకమైన బాధ్యతల్లో కొనసాగుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి పదవిలో ఉంటూనే, ఇప్పుడు అదనంగా గుండాల మండల ఇంచార్జి బాధ్యతలను కూడా అందుకోవడం ఆయనపై పార్టీకి ఉన్న నమ్మకానికి నిదర్శనం.

**చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్ భావాలు.. దేశం మీదున్న మక్కువతో రాజకీయ ప్రస్థానం**

ఆయన చిన్నప్పటి నుంచి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దేశభక్తి భావాలను ఫాలో అవుతూ, దేశం మీద ఉన్న మక్కువతో పెరిగారు. అలాగే బీజేపీ పార్టీ అనుసరిస్తున్న సిద్ధాంతాలకు, విధానాలకు పూర్తిగా ఆకర్షితుడై.. క్షేత్రస్థాయి నుంచి నిరంతరం శ్రమిస్తూ ఈరోజు ఈ స్థాయికి చేరుకున్నారు.

**ఏబీవీపీ నుండి బీజేపీ వరకు.. ప్రతి స్థాయిలో క్రియాశీలక సేవలు**

చిన్ననాటి నుంచే ఆర్ఎస్ఎస్ తో పాటు అఖిల భారత విద్యార్థి పరిషత్ సిద్ధాంతాల కోసం పనిచేశారు. ఆనాటి నుండి నేటి వరకు బీజేవైఎం, బీజేపీలలో వివిధ స్థాయిల్లో ఒక సాధారణ కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి, నేడు ఒక బలమైన నాయకుడిగా పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్నారు.

**2017 లో బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్‌గా యువతకు దిక్సూచి**

సందీప్ నాయుడు రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే.. 2017లోనే బీజేవైఎం ఇల్లందు టౌన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో క్షేత్రస్థాయిలో యువతను పెద్ద ఎత్తున సంఘటితం చేసి, పార్టీ వైపు నడిపించడంలో ఆయన అత్యంత కీలక పాత్ర పోషించారు.

**2022 లో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి**

ఆయన నిరంతర శ్రమను, అద్భుతమైన నాయకత్వ లక్షణాలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం.. 2022లో బీజేవైఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి కల్పించింది. జిల్లా వ్యాప్తంగా యువ మోర్చాను బలోపేతం చేయడంలో ఆయన విశేష కృషి చేశారు.

**2026 లో మున్సిపాలిటీ ఎన్నికల కో-కన్వీనర్‌గా వ్యూహాత్మక నైపుణ్యం**

అదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ.. ఇటీవల 2026లో జరిగిన ఇల్లందు టౌన్ మున్సిపాలిటీ ఎన్నికల కో-కన్వీనర్‌గా అదే ఏడాది బీజేపీ పార్టీ శిక్షణ తరగతుల ఇంచార్జిగా వ్యవహరించారు. పార్టీ ఇచ్చిన ప్రతి క్లిష్టమైన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎన్నికల వ్యూహాల్లో తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు.

**పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తా: రేవల్ల సందీప్ నాయుడు**

ఈ సందర్భంగా గుండాల మండల నూతన ఇంచార్జి రేవల్ల సందీప్ నాయుడు మాట్లాడుతూ.. తనపై పూర్తి



విశ్వాసం ఉంచి, ఇంతటి కీలకమైన బాధ్యతలను అప్పగించిన పార్టీ రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో గుండాలలో పార్టీని అగ్రస్థానంలో నిలబెడతానని ధీమా వ్యక్తం చేశారు.

**బూత్ స్థాయి నుండి బీజేపీని పటిష్ఠం చేయడమే లక్ష్యం**

గుండాల మండలంలో బూత్ స్థాయి నుంచి సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేస్తానని సందీప్ నాయుడు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతను పెద్ద ఎత్తున బీజేపీ వైపు ఆకర్షించడమే తన ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం నిరంతరం క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉంటానని తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్తాం**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గుండాల మండలంలోని ప్రతి ఇంటికీ, ప్రతి పేదవాడికీ విస్తృతంగా తీసుకెళ్తామని చెప్పారు. సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేస్తానని వెల్లడించారు.

**నిరంతర ప్రజాసేవకు గుర్తింపు.. నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు**

సందీప్ నాయుడు చేసిన నిరంతర ప్రజాసేవకు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతకు దక్కిన గుర్తింపుగా ఈ పదవి దక్కిందని శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తనపై నమ్మకం ఉంచిన జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకులకు, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మెదక్ డిపో నుండి యాదగిరి గుట్టకు రెండు బస్సులు నడపండి

- మందుల గంగాధర్ కోరారు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6: (జన సంఘర్షణ)**



తెలంగాణలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంకు మెదక్ ఆర్టీసీ డిపో నుండి రెండు బస్సులు నడిపించాలని కోరుతూ సోమవారం మెదక్ ఆర్టీసీ డిఎం వినతి పత్రం సమర్పించారు. గతంలో యాదగిరిగుట్టకు రెండు బస్సులు నడిచేయమని భక్తులు మొక్కులు మొక్కుకున్న భక్తులకు ఎంతో వెసులుబాటుగా ఉండేదని కానీ గత ఏడు సంవత్సరాల నుండి గుట్ట బస్సులు బంద్ చేయడం జరిగిందని దీన్ని మేము తీవ్రంగాఖండిస్తున్నామని, తక్షణమే యాదగిరిగుట్టకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 6 (జన సంఘర్షణ)**




ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారంలో అధికారుల అలసత్వాన్ని సహించేది లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. సోమవారం మీటింగ్ హాల్లో ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్లో ఉంచొద్దన్నారు. శాఖల వారిగా ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 6 (జన సంఘర్షణ)**

రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ లు, ఏ.ఈ.ఆర్.ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుండి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలు నమోదు చేసిన పిదప తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల న మోదుకు వాలంటీర్లను ఉపయోగించుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జూలై 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహాయం అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో నేటి వరకు 95 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ చేయడం జరిగిందని 6.8 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని, వచ్చే సోమవారం నాటికి 50 శాతం డిజిటైజేషన్ పూర్తి చేస్తామని,పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ పకడ్బందీగా చేపడతామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు కార్యాచరణ ప్రకారంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ





కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి, ఎన్నికల విభాగం సూపరిండెంట్ గఫర్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి టీచర్స్‌కు బిఏల్ వో డ్యూటీ రద్దు చెయ్యాలి లేదా 30,000 రూపాయల పారితోషికం ఇవ్వాలి

◆ సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం డిమాండ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 6 (జన సంఘర్షణ)

ఎస్ ఐ ఆర్ కొనసాగినన్ని రోజులు అంగన్ వాడి పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్‌కు బి ఎల్ ఓ డ్యూటీ రద్దు చేయాలని, లేనిచో ఎస్ ఐ ఆర్ పనిలో ప్రత్యేకంగా రూపాయల 30,000 ఇవ్వాలని సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్ ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా మెదక్ జిల్లా ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిఐ టీయూ జిల్లా కార్యదర్శి, అంగన్ వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ.మల్లేశం మాట్లాడుతూ ఇటీవల కాలంలో అంగన్వాడీ టీచర్స్ కు పనిభారం పెరిగిందన్నారు, ఈ పని భారం ఒక వైపు కాగా సర్ విధులు మరింత భారంగా మారిందని అన్నారు. తప్పనిసరి సర్ విధులు నిర్వహించాల్సి వస్తే, సర్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అంగన్వాడీ రోజువారి విధుల నుండి తప్పించి ఆయా ల చేత టి.ఎచ్.ఆర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సర్ ఆన్ లైన్ ఎంట్రీ కి గ్రామానికి కంప్యూటర్ ఆపరేట్ ను నియమించాలని, ఆదివారం, పండగ రోజుల్లో సెలవు ఇవ్వాలని, ఓటర్ గుర్తింపు కార్డులో వచ్చే సమస్యలన్నింటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అధికారులు, ప్రజాప్రతినిధుల వేదింపులు ఆపాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రమాకరంగా ఉన్న ప్రీ ప్రైమరీ కేంద్రాల అమలు ఆపాలని డిమాండ్ చేసారు.బి ఏల్ ఓ విధులు అంగన్వాడీ లకు అందనపు బారమని, ఐ.సి.డి.ఎస్ అధికారుల ద్వారా ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. బిఏల్ ఓ డబ్బులు ఎన్ని చెల్లిస్తున్నారు అనేది రెవెన్యూ అధికారులు లెక్క కూడా చెప్పడం లేదని దుయ్యబట్టారు. అంగన్వాడీలతో అనేక అదనపు పనులు చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి వారి సమస్యలు



పరిష్కరించడంలో వేతనాలు పెంచడంలో ఉండటం లేదన్నారు. కావున అంగన్ వాడిలకు న్యాయమైన కోర్కెలను తీక్షణమే పరిష్కరించాలని ఏ.మల్లేశం డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సి. ఐ.టి.యూ జిల్లా సహాయ కార్యదర్శి జె.సంతోష్, ఎన్.పి..ఆర్.డి జిల్లా నాయకురాలు వై.దుర్గా పాల్గొన్నారు.

# ఆన్లైన్లో రెండు ట్రాక్టర్లకి అనుమతి..ఆఫ్లైన్లో 10 ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా

◆ భారీ ఎత్తున సంబంధిత శాఖ అధికారులకు ముడుపులు

బీర్కూర్ /జులై 6/( జన సంఘర్షణ)

పర్యావరణాన్ని కాపాడడానికి అందరూ కంకణ బద్దులు కావాలని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ మొదలుకొని మండల రెవెన్యూ అధికారుల వరకు సంయుక్తంగా పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను సైతం కొంతమంది ఇసుక మాఫియా ఖా తర్ చేయడం లేదు. ముఖ్యంగా కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం చించోలి, కిష్టాపూర్ మంజీరా నది నుంచి ఇందిరమ్మ ఇళ్ల పేరిట రెండు ట్రాక్టర్లకు ఆన్లైన్లో అనుమతులు పొంది రెండు అనుమతులతో పది ట్రాక్టర్లు అక్రమంగా బయట మార్కెట్లో అమ్ముకుంటున్నారు. ఈ విషయంలో కొంతమంది అధికారులకు భారీ ఎత్తున ముడుపులు అందుతున్నాయి. ఒకొక్క అధికారికి నెలకు రెండు లక్షల పైగా అక్రమ సంపాదన వారి జేబులోకి పడుతుందంటే బీర్కూర్ మండలంలో ఇసుక మాఫియా ఎలా చెలరేగిపోతుందో స్పష్టంగా తెలుస్తుంది. పేరు ఇందిరమ్మ అమ్ముకునేది ఇతరులకు ఇది మండలంలో కొన్ని నెలల నుంచి కొనసాగుతుంది. ఆన్లైన్లో ఇసుక నమోదు చేసుకున్న వారు కేవలం రెండు ట్రాక్టర్లకు అనుమతులు పొంది ఉదయం నుంచి రాత్రి వరకు బాన్సువాడ, వర్ని,





నర్సుల్లాబాద్, నిజం సాగర్, ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ విలువ 3000 నుంచి 4000 రూపాయలకు ఇసుక అమ్ముకుంటున్నారు. బీర్కూర్లో ఇసుక ఉన్నప్పటికీ ఇక్కడ అనుమతులు ఇవ్వకుండా కిష్టాపూర్, చించోలి మంజీరా నది నుంచి ఇసుక అనుమతులు ఇస్తున్నారు. దీంట్లోనే పెద్ద బాగోతం వెలుగు చూస్తుంది. అధికారుల నుంచి అనుమతులు తీసుకున్న రెండు ట్రాక్టర్లను బదులుగా 10 ట్రాక్టర్ల వరకు అదే వే బిల్లుపై ఇసుకను తరలించి లక్షలు అర్జిస్తున్నారు. కొంతమంది విలేకరులు సైతం ముసుగులో ఇసుక దందా చేస్తున్నారు. విలేకరులకు అని అధికారులకు బెదిరించి ఆఫ్లైన్లో పెద్ద ఎత్తున ఇసుక తరలించకపోతున్నారు. వీటిని అడ్డుకట్ట వేయాల్సిన సంబంధిత శాఖ అధికారులకు ముడుపులు ముట్టుతున్నాయి. దీనివల్ల మంజీరా నదిలో ఇసుక తోడేళ్లు చెలరేగిపోతున్నారు. కొంతమందిని అధికారులు గుప్పెట్లో పెట్టుకుంటే సులువుగా పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించవచ్చు అనే ఆలోచనతో చాలామంది ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. చించోలిలో 80 ట్రాక్టర్లు, కిష్టాపూర్‌లో 100 ట్రాక్టర్లు. బీర్కూర్‌లో 100 ట్రాక్టర్లు, భరింగిడిలో 80 ట్రాక్టర్లు , కల్లూరులో 50 ట్రాక్టర్లు, పోతంగల్‌లో 80. రుద్రూర్‌ల 50 ట్రాక్టర్లు, సుంకినిలో 100 ట్రాక్టర్లు, వున్సలో 50 ట్రాక్టర్లు, సాలూరులో 50 ట్రాక్టర్లు, బోధన్, సులేమాన్ ఫారంలో 50 టిప్పర్లు పైగా ఉన్నాయి. వీరంతా ఇసుక, మొరం, మట్టి మాఫియా కొనసాగుతుంది. రెవిన్యూ, పోలీస్, ఆర్టీవో, భూగర్భ గనుల శాఖకు పెద్ద ఎత్తున అందుచున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా జూకల్ నియోజకవర్గంలో బిచ్కుంద, గుండె నెమిలి, పుల్కల్, వాజిద్ నగర్, అస్గుల్, బండ రెంజల్, చెట్లూర్, కూర్ల, సాలూర, సిర్పూర్, కొడిచెర్ల, బోధన్, రెంజల్, నవీపేట్ మంజీరా నదిలో విచ్చలవిడిగా అక్రమ ఇసుక దందా కొనసాగుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మంజీరా నదిలో అక్రమ ఇసుక దందాకు సహకరిస్తున్న అధికారులపై, ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలంటూ రైతులు కోరుతున్నారు.

# భూవివాదాల పరిష్కారానికే భూముల రీ సర్వే

◆ టెక్నాలజీతో చేసే భూ రీ సర్వేకు ప్రజలు సహకరించాలి
◆ ల్యాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాసులు

పోతంగల్/జులై 6/(జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్రంలో భూ వివాదాల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూములను రీ సర్వే చేయిస్తుందని అసిస్టెంట్ ల్యాండ్ రికార్డ్ డైరెక్టర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం కోటగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో, పోతంగల్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో భూభారతి భూముల రీ సర్వే పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి శ్రీనివాసులు మాట్లాడుతూ....భూభారతి భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో 70 గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక ఎంచుకోవడం జరిగిందని అందులో భాగంగా అందుబాటులో ఉన్న సిబ్బంది మేరకు మొదట 22 గ్రామాలలో భూముల రీ సర్వే చేయడం జరుగుతుందని చెప్పారు. రీ సర్వేలో భాగంగా కోటగిరి మండలంలో రోజాపూర్ రెవెన్యూ శివార్,పోతంగల్ మండలంలో తిర్మలాపూర్ గ్రామాలలో ముందుగా భూముల రీ సర్వే చేయడం జరుగుతుందని, ఈ రీ సర్వేలో మొదటగా గ్రామ సరి హద్దులను నిర్ధారించుకుని అనంతరం గ్రామ కంఠం హద్దులను, అనంతరం పట్టాదారు భూములు, ప్రభుత్వ



భూములు,ఎండోమెంట్ భూములు, వంటి తదితర భూముల హద్దులను నిర్ణయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి భూమిని లేటెస్ట్ టెక్నాలజీ ద్వారా పక్కగా సర్వే చేసి భూమి హక్కుదారు కు సంబంధిత డిజిటల్ మ్యాపింగ్ ఇవ్వనున్నామని అన్నా రు.అస్తవ్యస్తమైన భూ హద్దులకు స్పష్టమైన డిజిటల్ రూపంలో అక్షాంశాలు రేఖాంశాల ఆధారంగా భూమి హద్దులు నిర్ణయించ బడతాయన్నారు. వివాదాస్పద భూముల విషయంలో ఎమ్మార్వో సమక్షంలో గ్రామ పెద్దల సహకారంతో విచారణ చేయించి నిజమైన హక్కుదారునికి భూమి హద్దులను కేటాయించడం జరుగుతుందని అన్నారు.ఇక నుండి భూ హక్కుదారులందరి కీ బై నంబర్లు లేకుండా ప్రతి ఒక్కరికి ఒకే సర్వే నెంబర్ కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ సర్వే కు ఆయా గ్రామ పెద్దలు,ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోటగిరి తహసిల్దార్ గంగాధర్, పోతంగల్ తహసిల్దార్ సందీప్, ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచ్ పడగల ఈర్వంత్ రావు పటేల్, తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ బోయి సైదవ్వ, బోధన్ డి.ఐ దత్తు, డి.ఐ జగన్నాథం, ల్యాండ్ సూపరిండెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగదీష్, సర్వేయర్లు శ్రీనివాస్, ప్రథమ్, ఎం.పోశట్టి, కోటగిరి, పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్, పుప్పాల శంకర్, పిఏసిఎస్ కోటగిరి అధ్యక్షులు కూచి సిద్దు, తాజా మాజీ ఎంపిటిసి కొట్టం మనోహర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆస్తులు పంచుకుని.. అమ్మను వదిలేశారు!

పోతంగల్/జులై 6/(జన సంఘర్షణ)

పోతంగల్ మండలం కొల్లూరు గ్రామానికి చెందిన 95 ఏళ్ల మందర్న శివబాయికి ఐదుగురు కొడుకులకు ఆస్తులు పంచిన తర్వాత చివరి దశలో కనీస ఆదరణ కరువైన ఘటన వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకోకపోవడంతో ఆమె మరోసారి ఆర్డీవో కార్యాలయాన్ని ఆశ్రయించారు. గతంలో హెచ్చరికలు చేసినా ఫలితం లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఆర్డీవో విజయ్కుమారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



# రావి ఆకుపై ఎమ్మెల్యే చిత్రపటం

◆ కామారెడ్డి జిల్లాలో పలు పాఠశాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

కామారెడ్డి/జులై 6/(జన సంఘర్షణ)



మద్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాస బాలి కిషన్ వినూత్నంగా తన అభిమానాన్ని చాటుకున్నారు. మద్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాస బాల్కిషన్ వినూత్నంగా తన అభిమానాన్ని చాటుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదినం సందర్భంగా ఆయన రావి ఆకుపై ఎమ్మెల్యే చిత్రపటాన్ని అత్యంత సూక్ష్మంగా, నైపుణ్యంతో చిత్రీకరించారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ చిత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్న రావి ఆకుపై ఎంతో చక్కగా, సూక్ష్మంగా చిత్రించిన చిత్రాన్ని చూసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బాస బాల్ కిషన్ కళా ప్రతిభను అభినందిస్తూ ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. కళపై తనకున్న అభిరుచిని, ఎమ్మెల్యేపై తన అభిమానాన్ని వినూత్నంగా ఆవిష్కరించిన బాస బాల్కిషన్ చొరవకు స్థానికులు, కళాభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కలుషిత ఆహారం తిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పమర్శించిన ఆర్డిఓ

కామారెడ్డి బ్యూరో /జులై 6/(జన సంఘర్షణ)



ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని వేదికలపై గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో వారి పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రభుత్వ గురుకుల పాఠశాలలో , శ్రీ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు కలుషిత హారం తిని ఆసుపత్రి పాలవుతున్న ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నా. గత ఏడాది జరిగిన సంఘటనలు ఆలోచించి ఈ విద్యా సంవత్సరం అయినా గురుకుల పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలో. కలుషిత ఆహారం ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. స్థానికంగా ఉన్న విద్యాశాఖ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకుండా ఆఫీసులకే పరిమిత కావడం వల్ల. కొన్నిచోట్ల వసతి గృహాల నిర్వాకుల నిర్లక్ష్యం వల్ల కలుషిత ఆహారం తిని పాలవుతున్నారు. తాజాగా బీర్కూర్ బిసి బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం రాత్రి కలుషిత ఆహారం తిని విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ ఆర్డిఓ విట్టల్ రెడ్డి సోమవారం ఆస్పత్రికి వెళ్లి వారికి అందుతున్న వైద్యాన్ని పరిశీలించారు, విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆర్డిఓ సూచించారు. ఈ ఘటన పట్ల నిర్వాకులపై ఆర్డిఓ అసహనం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి ఘటన పునరావతమైతే శాఖపరమైన చర్యలు తప్పవని ఆర్డిఓ రవీందర్ రెడ్డి హెచ్చరించారు. డివిజన్లోని వసతి గృహాలు, కస్తూర్బా పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ ఈ సందర్భంగా వెల్లడించారు.

# ఘనంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు

నిజాంసాగర్ /జుక్కల్ /జులై 6/(జన సంఘర్షణ)






జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలను మద్నూర్ మండల కేంద్రంలోని మైథిలి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పిట్లం చౌరస్తా వద్ద ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అక్కడి నుంచి ఎమ్మెల్యేతో కలిసి భారీ బైక్ ర్యాలీగా మద్నూర్ వరకు చేరుకున్నారు. అనంతరం మైథిలి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ.. తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఏడు మండలాల నుంచి తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలు, కార్యకర్తల అండదండలతో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, బిచ్కుంద మున్సిపల్ చైర్మన్ సీమ శెట్టేకర్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, జరా నాగిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజా పండరి, రవీందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ముజాహిద్, షేక్ సంధాని, గంగాధర్, ఎన్ఆర్ఐ కాంగ్రెస్ నాయకుడు భుజంగారి భాస్కర్ రెడ్డి, గుర్రపు శ్రీనివాస్, బుజ్జ అంజయ్య తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
మంగళవారం
07 జులై 2026

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఎంఆర్పీఎస్ ఘన నివాళి





**కోటగిరి/జులై 6/(జన సంఘర్షణ)**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఆయన వర్ధంతి సందర్భంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. నాయకులు, కార్యకర్తలు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి సోంపూర్ పోచిరాం మాదిగ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి, బలహీన వర్గాల హక్కుల కోసం చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశమని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో "సామాజిక న్యాయం జయహో" నినాదాలు వినిపించాయి. మండల, గ్రామ స్థాయి ఎంఆర్పీఎస్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భద్రాచలం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం

❑ **ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం,జులై 06(జనసంఘర్షణ ):**


భద్రాచలం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలిపేందుకు, రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు, ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు స్పష్టం చేశారు. భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు అధ్యక్షతన విస్తృత స్థాయి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ బలరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుష్కరాల ఏర్పాట్లు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ, భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని పలు పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల కల్పనపై ఇప్పటి నుంచే ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభించనున్నట్లుతెలిపారు. భద్రాచలం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు, స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు రాబట్టేందుకు సంయుక్తంగా కృషి చేస్తాం. ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు స్పష్టం చేశారు. పుష్కరాల సన్నద్ధత, రాబోయే పుష్కరాల కోసం భద్రాచలంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు. మౌలిక వసతుల కల్పన, నియోజకవర్గంలోని రహదారుల మరమ్మతులు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణ. ప్రజా సమస్యల పరిష్కారం, క్యాంప్ ఆఫీస్ వేదికగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల తక్షణ పరిష్కారం చేస్తామన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, రెండో వార్డు మెంబర్ బంబోతుల రాజీవ్, కాంగ్రెస్ నాయకులు రత్న రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, గాడి విజయ్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# లంచం తీసుకుంటూ చిర్యాల తహసిల్దార్ ఏసీబీకి

❑ **రైతు వద్ద నుంచి 70 వేల రూపాయల లంచం తీసుకుంటూ**

**సిద్దిపేట జిల్లా/జూలై 6/(జన సంఘర్షణ)**



ఈ పక్షం రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారీ అవినీతి తిమ్మంగలాలు ఏసీబీకి చిక్కాయ్. ఒకవైపు ఏసీబీ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతున్న అవినీతిని అడ్డుకట్ట వేయడానికి ప్రతి జిల్లాలో దాడులు నిర్వహిస్తూ అవినీతికి చోటు కల్పిస్తున్న అధికారులను పట్టుకొని జైలుకు పంపుతున్నప్పటికీ అవినీతి మాత్రం ఆగడం లేదు.. తాజాగా సిద్దిపేట జిల్లా చేర్యాల మండల తాసిల్దార్ దిలీప్ నాయక్ రైతు వద్ద నుంచి 70 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కారు. రైతుకు నాలా కన్వర్షన్ చేయడానికి 70000 లంచం అడగడంతో బాధితుడు ఏసిబిని ఆశ్రయించారు. సోమవారం లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుపడ్డాడు తాసిల్దార్ దిలీప్ నాయక్. ఏసీబీ అధికారులు తాసిల్దార్ కార్యాలయంలో దిలీప్ నాయక్ విచారిస్తున్నారు. ఆయన ఇంట్లో కూడా సోదాలు నిర్వహించాలని ఏసిబి అధికారులు నిర్ణయించుకున్నారు. తహసిల్దార్ దిలీప్ నాయక్ పెద్ద ఎత్తున అవినీతికి అక్రమాలకు తావు కల్పిస్తున్నారని ఆయనపై రైతుల ఆరోపణలు ఉన్నాయి. ఒక అవినీతి అధికారి ఏసిబికి పట్టుబట్టడంతో రైతుల్లో సంబరం కనబడుతుంది.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు

❑ **చర్ల మండల బీజేపీ అధ్యక్షులు నూప రమేష్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జులై 06(జనసంఘర్షణ):**



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహోన్నత దేశభక్తులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 125 వ జయంతి వేడుకలను చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ.. మొదటగా శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన దేశ సేవలను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. దేశ ఐక్యత, అఖండత కోసం, జమ్మూ కాశ్మీర్ పూర్తి విలీనం కోసం ఆయన చేసిన పోరాటం, ప్రాణ త్యాగం ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం, దేశ ప్రగతి కోసం ప్రతి ఒక్క కార్యకర్త పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖర్జీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, చర్ల మండలంలో ఆయన పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజ హితాన్ని కాంక్షించి ఈ హరిత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి సందీప్, మండల యువమోర్చా నాయకులు పి వినయ్, నూప లక్ష్మణ్, వి రమేష్, పి జోగారావు, కే వెంకటేశ్వర్లు, కే సోమరాజు, ఇ జయంత్,చర్ల మండల కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన లచ్చిగూడెం వార్డ్ సభ్యులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం, జులై 06(జనసంఘర్షణ ):**



దుమ్ముగూడెం మండలం, లచ్చిగూడెం గ్రామపంచాయతీకి చెందిన వార్డ్ సభ్యులు కొమరం లక్ష్మి , పర్శిక శ్రీదేవి, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఘనంగా చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, వారికి పార్టీ కండువా కప్పి హృదయపూర్వకంగా ఆహ్వానించి, ప్రజాసేవలో కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ జాయినింగ్ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముర్రం వీరభద్రం, నారాయణరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బ వేణు, తోట రమేష్, మాజీ సర్పంచ్, తెల్లం రామకృష్ణ, అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకులాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

❑ **కస్తూర్బ గురుకులాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ**
❑ **నిలకడగా విద్యార్థుల ఆరోగ్యం : ఆర్డీఓ**
❑ **ఘటనపై సమగ్ర విచారణ**

**బీర్కూర్ :/జులై 6/(జనసంఘర్షణ)**



బిర్కూర్ మండలంలోని ఎంజేపీ స్కూల్కు చెందిన 12 మంది విద్యార్థులు అనుమానిత ఆహార విష లక్షణాలతో బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

విషయం తెలుసుకున్న వెంటనే ఆర్‌డీఓ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. చికిత్స పొందుతున్న విద్యార్థులందరూ ప్రస్తుతం నిలకడగా ఉన్నారని, వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో ఉన్నారని ఆయన తెలిపారు. అనంతరం ఆర్‌డీఓ, బిర్కూర్ తహసీల్దార్, ఎంపీడీఓ కలిసి ఎంజేపీ స్కూల్ను సందర్శించారు. స్కూల్ వంటగదిలో ఆహార తయారీ, నిల్వ, పరిశుభ్రత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. అదేవిధంగా తరగతి గదిలో విద్యార్థులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితి, సంక్షేమం గురించి ఆరా తీశారు. ఈ ఘటనకు గల కారణాలపై సమగ్ర విచారణ జరుపుతున్నామని, వివరాలతో కూడిన నివేదికను త్వరలో జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అధికారులు వెల్లడించారు.



# వర్షాకాలానికి ముందస్తు సన్నద్ధం

❑ **ఉసిరికాయలపల్లిలో పారిశుధ్య పనులు ముమ్మరం**

**సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)**



వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు. గ్రామ సర్పంచ్ వరలక్ష్మి రాజు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, డ్రైనేజీలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు. వర్షాకాలంలో దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వరలక్ష్మి రాజు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామంలో అవసరమైన పారిశుధ్య చర్యలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మానవత్వమే మహోన్నతం...

❑ **అనాథకు దహన సంస్కారాలు నిర్వహించిన కౌన్సిలర్లు:**

**బాన్సువాడ/జులై 6/(జన సంఘర్షణ)**





మహారాష్ట్ర నుంచి సుమారు పదేళ్ల క్రితం ఉపాధి కోసం బాన్సువాడకు వలస వచ్చిన శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి సోమవారం మృతి చెందారు. ఆయనకు బాన్సువాడలో ఎలాంటి కుటుంబ సభ్యులు లేకపోవడంతో అనాథగా జీవనం సాగించేవారు. దొరికిన చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తూ, ఎక్కువగా బాన్సువాడ బస్ స్టాండ్ పరిసరాల్లోనే కాలం గడిపేవారు. శ్రీనివాస్ గౌడ్ మరణించడంతో ఆయనకు అంత్యక్రియలు నిర్వహించే వారు కూడా లేకపోవడంతో మృతదేహం అనాథ శవంగా మిగిలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ మున్సిపాలిటీ 7వ వార్డు బిజెపి కౌన్సిలర్ సామల శ్రీకాంత్, 12వ వార్డు కౌన్సిలర్ అంజ గౌడ్ వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇద్దరూ స్వయంగా అన్ని ఏర్పాట్లు చేసి, శ్రీనివాస్ గౌడ్‌కు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. వారి ఈ సేవా భావం స్థానికుల ప్రశంసలను అందుకుంది. కుటుంబ సభ్యులు లేని ఓ నిరుపేదకు చివరి వీడ్కోలు పలికిన ఈ ఇద్దరు ప్రజాప్రతినిధులు నిజమైన మానవత్వానికి నిదర్శనంగా నిలిచినందుకు వారికి ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ పోతంగల్ మండలం డైనమిక్ లీడర్ బిజెపి, మీ పబ్బ శేఖర్.. పేర్కొన్నారు.

## కలుషిత ఆహారం తిని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను కాంగ్రెస్ నేతల పరమర్శ

**బీర్కూర్ /జూలై 6/(జన సంఘర్షణ)**



కామారెడ్డి జిల్లా మండల కేంద్రమైన బీర్కూరులో బిసి బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం రాత్రి విద్యార్థులు పూరీలు తిన్న తర్వాత అస్వస్థకు గురికావడంతో బాన్స్వాడ లోని ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు విద్యార్థులకు అందిస్తున్నారు. బీర్కూర్ కాంగ్రెస్ నేతలు సోమవారం ఆస్పత్రికి వచ్చి విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు అందుతున్న వైద్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదని, త్వరలో విద్యార్థులను డిశ్చార్జి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ నేతలకు వైద్యులు వెల్లడించారు.

## ఈ గుంతలు ప్రమాదాలకు నిలయాలు

❑ **రాత్రి వేళలో చాలా ప్రమాదకరం**

**నిజామాబాద్ జిల్లా,రుద్రూర్ మండలం, జూన్ 06(జన సంఘర్షణ):**



రుద్రూర్ మండల కేంద్రం నుంచి బోధన్ వెళ్లే ప్రధాన రహదారి రైస్ మిల్ సమీపంతో పాటు పాత బొక్కల ఫ్యాక్టరీకి సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినాయి అని ఇవి ప్రమాదాలకు నిలయంగా మారాయి అని వీటిని మరమ్మతులు చేయిస్తే ప్రమాదాలు కావు అని ఇప్పటికీ చాలా ప్రమాదాలు జరిగినాయి అని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ఉండాలి అంటే వీటిని మరమ్మత్తులు ఆర్ అండ్ బి అధికారులు చేయించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
మంగళవారం
07 జులై 2026

# ఎమ్మెల్యే పోచారం కుటుంబసభ్యులు

బాన్సువాడ/, జూలై 6/(జన సంఘర్షణ)



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని వ్యవసాయ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్, సభ్యులతో కలిసి మొక్కులు తీర్చుకోవడానికి ప్రత్యేక దర్శన సమయం లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకుని వర్షాలు బాగా కురిసి, పంటలు పండి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు అయినా తెలిపారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో పోచారం సతీమణి పుష్ప, కుమారులు డా. రవీందర్ రెడ్డి, రాధిక దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, సోని రెడ్డి దంపతులు, మనవరాళ్లు, మనుమలతో కలిసి దర్శించుకున్నారు.

## తాగునీటి ఇబ్బందులతో డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు

- వర్షాకాలమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

నిజామాబాద్ జిల్లా,రుద్రూర్ మండలం,జూలై 06( జన సంఘర్షణ):



రుద్రూర్ మండల కేంద్రంలోని జేయన్సీ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గత మూడు రోజుల నుండి బోరు మోటారు మరమ్మత్తుల దశకు చేరింది. దీంతో డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించండి సారూ. అంటూ కాలనీవాసులు వాపోయారు. గ్రామపంచాయతీకి సంబందించిన వాటర్ ట్యాంకర్ రావడంతో నీటిని వినియోగించుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి బోరు మోటార్ కు మరమ్మత్తులు చేయించి, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.

## భూముల రీ సర్వేకు సహకరించాలి

- అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్




కోటగిరి/ జూలై 6/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రి సర్వేకు రైతులు సహకరించాలి అని అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. కోటగిరి తాసిల్దార్ గంగాధర్ మాట్లాడుతూ గ్రామాలలో భూముల వద్ద ప్రధాన సమస్యలు రెండు ఉంటాయి అన్నారు. పొలం గట్టు సరిహద్దులు గ్రామాల సరిహద్దులు వాటి పరిష్కారం జరుగుతుందని అన్నారు. పాత సర్వే నంబర్లు క్రమ పద్ధతులు లేనందున వాటి శాశ్వత పరిష్కారం కోసం భూభారతి భూముల రీ సర్వే ద్వారా లభిస్తుందన్న అన్నారు ఎవరి భూములు సర్వే చేసి ఉంటే సర్వే చేసిన తర్వాత ఏవైనా అనుమానాలు ఉంటే 60 రోజుల తర్వాత నేరుగా కార్యాలయంలో వచ్చి క్లియర్ చేసుకోవాలని అన్నారు. 90 సంవత్సరాల అనంతరం ఇప్పుడు రీ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రెవెన్యూ అధికారులు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఎమ్మార్వో గంగాధర్, కోటగిరి, సర్వేర్ శ్రీనివాస్ రాథోడ్, పోత్తంగల్ సర్వే పోశెట్టి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం అందరి బంధువు జన్మదిన వేడుక

- గౌరవ డాక్టరేట్ నీలి ప్రకాష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జులై(జనసంఘర్షణ):





చర్ల మీకోసం మేమున్నాం కమిటీ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ డివిజన్ నాయకులు చీమలమర్రి మురళి కృష్ణ ఆధ్వర్యంలో వారి ఇంటి దగ్గర కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేదలకు, అనారోగ్య బాధితులకు, దాతల సహకారంతో తన వంతు సాయం అందించడానికి ఎల్లప్పుడూ ముందుండి, నిరంతర సేవా కార్యక్రమాలు చేస్తున్న జాతీయ సేవా అవార్డు గ్రహీత, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత, అందరూ అభిమానంతో లయన్ అని పిలిచే నీలి ప్రకాష్, తన జీవితకాలం నిరంతర సేవా కార్యక్రమాలు కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చాయితో సమాధానం... ప్రజా సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం!

- బర్త్‌డే వేడుకలను పక్కనపెట్టి ప్రజా సేవలో మునిగిన ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్.

బిచ్కుంద/జూలై6/(జన సంఘర్షణ)

బిచ్కుంద: జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తన జన్మదిన వేడుకల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత ఇస్తూ మరోసారి ప్రజానాయకుడిగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు లిఏలే మల్లికార్జున్ గారులికూడా పాల్గొని అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈరోజు బిచ్కుంద పట్టణంలో జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో మోటార్ పరికరం అదుపుతప్పిన ఘటనను గమనించిన ఎమ్మెల్యే వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. సంబంధిత సిబ్బందికి అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్‌తో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒకవైపు జన్మదిన వేడుకలు కొనసాగుతున్నప్పటికీ వాటిని పక్కనపెట్టి ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. రోడ్డుపైనే సాధారణ ప్రజలతో కలిసి చాయ్ తాగుతూ, అదే సమయంలో అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష




నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజా సేవే అసలైన పుట్టినరోజు వేడుక" అన్న సందేశాన్ని ఆచరణలో చూపించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు , ఆయనతో పాటు ప్రజల మధ్యనే ఉండి అభివృద్ధి పనులను పర్యవేక్షించిన డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తీరును స్థానికులు ప్రశంసించారు.

# నకిలీ అక్రేడేషన్ తయారుదారుడుపై విచారణ ఏమేరా జరుగుతుంది

బోధన్/జూలై6/(జన సంఘర్షణ)

జర్నలిస్టులకు అక్రిడేషన్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో బోధన్‌లో ఇటీవల నకిలీ అక్రేడేషన్ మార్కెట్లోకి రావడం కలకలం రేపింది. ఇందుకు సంబంధించి విచారణ ఏ స్థాయిలో జరుగుతుందో నంటూ జర్నలిస్ట్ సంఘాలతో పాటు స్థానిక రిపోర్టర్లలో సందేహాలు నెలకొంటున్నాయి. ఒక యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకుడు జిల్లా అధికార యంత్రాంగాన్ని సైతం కళ్ళు కట్టి అక్రిడేషన్ల తయారీ జరిపించారు. తయారుచేసిన అక్రిడేషన్ కార్డులు అంగట్లో కూరగాయల మాదిరిగా విక్రయాలు చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన చెక్ పోస్ట్ ప్రాంతంలో నివాసం ఉంటూ నిషేధిత ప్రతి వ్యాపారస్తులకు అండగా నిలుస్తూ డబ్బులు దండుకుంటూ ఉంటాడని ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా అధికారి అడ్డుపడితే వారి ఫోటోలు తీసి జిల్లా అధికార యంత్రాంగానికి వాట్సప్ ల ద్వారా ఫార్వర్డ్ చేసి బెదిరింపులకు పాల్పడడం ఆయన నైజాంగా చెప్పుకొస్తున్నారు. ఆయనకు సహకరించకుంటే ఎంతటి వారినైనా అట్టే గుప్పెట్లోకి తెచ్చుకొని ఇల్లీగల్ వ్యాపారస్తులకు చేదోడు వాదోడుగా నిలుస్తుంటాడని సమాచారం. నిషేధిత ఏ వస్తువునైనా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి రావాలంటే చెక్ పోస్ట్ ప్రాంతంలో ఆయన చేతులు గడపాల్సిందే నని వినిపిస్తుంది. ఏకంగా జిల్లా పరిపాలన అధికారి సంతకం ఫోర్జరీ చేసి జర్నలిస్ట్ అక్రేడేషన్ కార్డునే తయారీకి పాల్పడ్డాడు అంటే ఆయన స్థాయి ఏమిరా ఉంటుందో అర్థమవుతుంది.ఆయన







నకిలీ అక్రిడేషన్ కార్డు తీసిన వైనం రోజులు గడుస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం విచారణ నీటి మీద బుడగల అనిపిస్తుంది అంటూ ప్రజలు గుసగుసలు పెడుతున్నారు. ఆయన చేతివాటంతో రైతులు సైతం నానా ఇబ్బందులకు గురి అయినట్లు తెలుస్తుంది.ఆయన చేసిన ప్రతి నిర్వాకంపై జిల్లా అధికార యంత్రం సమగ్ర విచారణ జరిపి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

- నలుగురు మృతి... ఒకరికి తీవ్ర గాయాలు
- కార్లు ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు



నల్గొండ జిల్లా/జులై 6/(జన సంఘర్షణ)

నల్గొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూతురి వైద్యం కోసం చెన్నైకి వెళ్లి తిరిగి హైదరాబాద్కు వస్తుండగా మరో రెండు గంటల్లో ఇంటికి చేరుతామన్న సమయంలో నల్గొండ జిల్లాలో బస్సు డ్రైవర్ అతివేగం, నిద్ర మత్తు వల్ల కారును బలంగా ట్రావెల్ బస్సు ఢీకొనడంతో కారులో ఉన్న నలుగురు మృతి చెందగా.. ఒకరు తీవ్ర గాయాలు గురై ఆసుపత్రి పాలయ్యారు. మృతులు ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లా వాసులుగా గుర్తింపు. కారు ప్రమాదంలో వివి ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. కాళ్లు విరిగిపోయాయి. ఒకే కుటుంబంతో ముగ్గురు మృతి. వారితో వెళ్లిన స్నేహితుడు సైతం ఈ ప్రమాదంలో మృతి చెందారు. చెన్నైలోని ఆసుపత్రికి వెళ్లి తన కూతురి ఆరోగ్యం గురించి చూపించుకొని తిరిగి వస్తుండగా సోమవారం ఉదయం నల్గొండ జిల్లాలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

- మౌలిక సదుపాయాలు కల్పించాలి
- సిపిఎం డిమాండ్



మంచిర్యాల జిల్లా, చెన్నూరు మండలం, జులై 06(జనసంఘర్షణ):

చెన్నూరు మండలం బాబురావుపేట శివారు సర్వేనెంబర్ 8 లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసి, డి టి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బోడంకి చందు సిపిఎం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ.. బాబురావుపేట శివారు సర్వేనెంబర్ 8 లో పేద ప్రజలు నాలుగు సంవత్సరాలుగా రాత్రానిక, పగలనకా చీకట్లో కూడా కనీస సౌకర్యాలు లేకున్నా అక్కడే నిరుపేదలు ఇంటి స్థలం కోసం నివసిస్తున్నారని, వారికి కనీస సౌకర్యాలు లైన మంచినీల్లు, కరెంటు, రోడ్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి పట్టాలు ఇప్పియాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమారాణి సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు, సిపిఎం నాయకులు, కృష్ణమాచారి, ఎర్మా పున్నం, గుడిసె వాసులు, సమ్మక్క, బండారి రాజేశ్వరి, తుమ్మ రేణుక , భోగే సత్యం, యామిని, రాసకట్ల పోచం, ఎల్లక్క, శ్యామల, బండారు శ్రీనివాస్, కామెర్ మధుకర్, సరిత, మధు నక్క, మహేశ్వరి, సత్యక్క, మల్లికార్జున్ ఈ కార్యక్రమానికి మద్దతుగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల సంజయ్, నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 6 పథకాల హామీ నెరవేరేది ఎప్పుడు..?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జులై 06(జనసంఘర్షణ):



మండలంలోని 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు విడుదల చేయాలి. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 సంవత్సరాలు కావస్తున్నా పెన్షన్లు విడుదల చేయలేదు, 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వారందరు పెన్షన్ కాగితాలు పంచాయతీ కార్యదర్శికి ఇచ్చామని తెలియజేసారు. ప్రజలు ఎంతో ఆశతో మీసేవలంటా తిరిగి వందల రూపాయలు ఖర్చు పెట్టి, పంచాయతీ కార్యదర్శికి లక్షల మంది అప్లికేషన్లు ఇచ్చి పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు జూన్ 2 వ తేదీన 2 లక్షల 50 వేలు మంజూరు చేస్తామని చెప్పి,జూలై 2 వ తేదీ కూడా వెళ్లి పోయింది.పెన్షన్ల కోసం, ఇందిరమ్మ ఇళ్ల కోసం,ఎదురు చూస్తూ మోస పోయారు, ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తు మీసేవల ద్వారా ఆధాయం పొందుతోంది. కెసిఆర్ 57 సంవత్సరాలు నిండిన 40 లక్షల మందికి ఆసరా పెన్షన్లు ఇచ్చారు. 200 రూపాయల పెన్షన్లు 2000 రూపాయలు ఇచ్చారు. వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడి కార్మికులకు, ముసలి వాళ్లకు,ఈ పెన్షన్ 6 కేజీల బియ్యం ఎంతో ఉపయోగకరంగా ఉంది. కొడుకుల పై ఆధారపడకుండా జీవిస్తున్నారు. ఇంకా చాలా మంది వృద్ధులు పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 4 వేల రూపాయలు విడుదల చేయాలని కోరుతున్నాము.

# ఇందిరమ్మ కమిటీలో గందరగోళం

పోతంగల్/జూలై6/(జన సంఘర్షణ)



పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ లో ఉన్న సభ్యుల అభిప్రాయ మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం లేదు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు హకీం మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు సభ్యుల అభిప్రాయం మేరకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం లేదని అన్నారు. ఇద్దరూ సంతకాలు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల జాబితాను తయారుచేసి గ్రామపంచాయతీ సెక్రటరీ ఎంపీడీవో కి ఇవ్వడం జరిగింది. ఎంపీడీవోకి ఫోన్ ద్వారా వివరణ తీసుకోగా నాకేమీ తెలవదు సెక్రటరీ సర్పంచి పంపడం జరిగింది. అని సమాధానం ఇచ్చారు. సామాజిక కార్యవర్త హకీమ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇండ్లను ఇందిరమ్మ కమిటీ ద్వారానే పంపిణీ చేయాలని ప్రభుత్వానికి హెచ్చరించారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co